# పరమేశ్వరుడి తపస్సు

భువన-శ్రీ-ప్రకాష్




వాగర్థాలవలె విడదీయలేని జంట కోసం ఎదురు చూస్తున్నాడు ఇటీవలనే జన్మదిన రజతోత్సవం జరుపుకున్న పరమేశ్వరుడు.

ఒక పార్వతి కోసం అన్వేషణ ప్రారంభించాడు. పర్వత రాజపుత్రి ఐన పార్వతి అంటే ఎలావుంటుందో -అలాంటి పార్వతిని మాత్రం తను కోరుకోలేదు. ఎందుకంటే - తానే, ఐదడుగుల పొడవుండి, సన్నగా వుండే 'సన్నా'సి. అందంగా, నాజూకుగా, మరీలావు, మరీ సన్నం కాకుండా వుండే ఇరవయ్యేళ్ల అమ్మడు కావాలి. ఇన్ని హంగులూ ఉన్న అమ్మాయి దొరికితే, పోనీ కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటాడా అంటే అదీ లేదు. కట్నం ఏమీ పెద్దగా ఆశించలేదు కాని, ఓ రెండు లక్షలు మాత్రమే కోరుకున్నాడు; ఎన్ని లక్షల రూపాయలకి చెక్కు రాసినా చివర 'ఓన్లీ' అని రాసినట్టు. పోనీ పరమేశ్వరుడు పెద్ద హోదా ఏమైనా వెలగబెడుతున్నాడా అంటే అదీ లేదు. రాష్ట్ర ప్రభుత్వంలో ఓ జూనియర్ అసిస్టెంటు, వురఫ్ ఎల్ డీ సీ!

"నీలో ఏ ప్రత్యేకతలున్నాయని, అందమైన, నాజూకైన 4'-10" మించని, రెండు లక్షలు ఇవ్వగలిగిన, అమ్మాయిని కోరుకుంటున్నావయ్యా" అంటే- "నేను మగాడిగా పుట్టడమే ఓ క్వాలిఫికేషను" అంటాడు పరమేశ్వరుడు.

ఐతే నల్లధనం బాగా మూలుగుతున్న 'నల్లతంబీ'లు కొందరు తమ అమ్మాయిల్ని ఆఫర్ చేశారు పరమేశ్వరుడికి. పరమేశ్వరుడు వాళ్లందరికి ఏదో వంక పెట్టి తిరస్కరించాడు.

# దూరదర్శనం

లత

## హిమబిందు

బుధవారం నాడు హిమబిందు నాటకంలో . ఈ వారంలో అరడజను మంది మగ మూర్ఖులు ప్రవేశించారు ఆఫీసరు అమ్మాయి భర్త చాలా మూర్ఖుడు - మామగారు మరో మూర్ఖుడు - గురుశిష్యులైన ఇద్దరు చెప్పలేనంత మూర్ఖులు- అంటే దుర్మార్గులు - భర్త మరింత తెలివి లేనివాడు స్త్రీయొక్క చుట్టుపక్కల ఇంత దుర్మార్గులైన మొగవాళ్ళు ఈలోకంలో వుంటే స్త్రీ ఎలా జీవిస్తుంది? ఈ నాటకం వల్ల మొగవాళ్ల ఉదాత్తత దిగజారింది ఏ ఆడపిల్లా ఈ నాటకం చూశాక పెళ్లికొప్పుకోదు ఏం కథలండీ? స్త్రీ పురుష సమానత్వం లేని చిన్కుమాలిన నాటకాలు. ఆడపిల్లల మనసు పాడుచేసే పాడు నాటికలు! కొడుకూ, తండ్రీ, సాపరుతూ, భర్తా అయిన మొగవాడితో స్త్రీ ఇక సర్దుకోలేదు ఈ నాటిక చూసిన తర్వాత

## మీర్జా గాలిబ్

గురువారం మీర్జా గాలిబ్ బాగానే ఉంది కాని కథ లేదు కవిత్వం తప్ప ఆ కవిత్వం ఎంత తీయనిదైనా అతిగా అనుభవించలేం. ఈవారం బహదూర్‌షా గాలిబ్‌ని ఆస్థానంలో ప్రవేశపెడదామనుకున్నాడు అయితే అతనికి కవిత్వం వచ్చునుగాని - ఖురాను చదివి నమాజు చేయడు ఉపవాసం వుండడు. తాగుతాడు, జూదం ఆడతాడు అంటాడు పక్కనున్న వజీరు

సరే మీర్జా గాలిబ్‌ని అభిమానించిన నృత్య యువతి ఏమయిందో గాని రెండు కవితలు వ్రాసి పోయింది. ఆ తరువాత గాలిబ్ విరహ గీత విషాదం. ఈమధ్యలో మీర్జా గాలిబ్ ఇంట్లో స్త్రీల గుంపు పాట అయ్యా కవుల కథలు అన్నీ బాగుండకపోయినా గాలిబ్ రక్తి కడుతుందని అనుకున్నాను అభిమానం కొద్దీ- కాని చాలా బోరు కొడుతున్నారు మొగలాయీ దర్బారువారు

## రామాయణం

ఉత్తర రామాయణం శుక్రవారం వస్తున్నది.

ఈవారం రామ రాజ్యంలో గూఢచారులు ఇద్దరు వచ్చారు. అందులో ఒకడు గత రాత్రి రాజద్వారం దగ్గర ఒక స్త్రీ భర్త వదిలేశాడని మొర పెట్టినా రాజద్వారం తెరుచుకోలేదు అనిఅంటాడు ఆ మరునాడు ఆర్య సుమంత్రుడికి రెండు నీతి వాక్యాలు చెబుతాడు రాజు రాణి ఏకాంతవాసంలో ఉన్నా సరే న్యాయం కోసం వచ్చిన స్త్రీని పొమ్మనరాదు. అనంతరం జలాశయాల్ని వాన కురవటాన్ని చెప్పించారు గూఢచారిని రాత్రి వచ్చిన స్త్రీని ఎక్కడున్నా వెతికి తెమ్మంటాడు సరే ఆ రాబోయే స్త్రీయే సీతమీద నింద వేయటానికి కారణం అని మనకి తెలుస్తోంది అనంతరం వాల్మీకి సంస్కృత నమస్తుభ్యం అని నెమలి ఈకతో వ్రాయటం ప్రారంభిస్తాడు కాని రామానందసాగర్‌కి శ్రద్ధ పోయిందని తెలుస్తోంది కొంతమంది రామాయణాన్ని ఇతి శృతం అన్నారు ఒకళ్లో ఇద్దరో కుశీలవులు అనగా వీధి గాయకులు ప్రచారం చేయగా కొన్ని వేల సంవత్సరాలకు లిపిబద్ధమయినందున ప్రక్షిప్తాలున్నాయని పరిశోధకుల భావన. ఏమయినా వాల్మీకి నెమలి ఈకతో కూర్చుని వ్రాయలేదు భరద్వాజుడు లిపిబద్ధం చేశాడని కొందరంటారు. కాని ఈ ఉత్తర రామాయణంలో వాల్మీకి వ్రాస్తున్నట్లు చూపించటం పెద్ద బ్లండర్ అయినా సినిమాలాగా అయిపోయిన టీ.వీ.లోంచి చరిత్ర ప్రవహిస్తుందని ఆశించటం పొరపాటేనేమో ? ●

## పరమేశ్వరుడి తపస్సు

ఇప్పుడు పరమేశ్వరుడు ముదిరిన బెండకాయ. జన్మదిన స్వర్ణోత్సవ సమయం ఆసన్నమయినా- ఉత్సవం జరుపుకోలేదు. కారణం తనకి యాభై నిండినట్టు తెలిసిపోతుంది గనుక! కుమారుడైన పరమేశ్వరుణ్ణి ఓ యింటివాణ్ణి చెయ్యలేకపోయామే అనే బెంగతో పరమేశ్వరైక్యం చెందారు తల్లిదండ్రులు.

ఈనాడు పరమేశ్వరుడు ఎమ్మార్వో హోదాలోకి ఎదిగినా- ఇప్పుడు పిల్లని నిస్తామని ఎవరూ ముందుకి రావడంలేదు.

యాభై ఏళ్ళున్న పరమేశ్వరుడికి చుట్టుపట్ల వున్న నాలుగు జిల్లాల వాళ్ళూ తమ పిల్లల్ని ఆఫర్ చెయ్యలేదు.

తన వయస్సు పదిహేనేళ్ళు తగ్గించుకుని 35 ఏళ్ల యువకుడైపోయి- 'వధువు కావలెను' అని పత్రికా ప్రకటన చేయించాడు. నెల్లూరునుంచి ఓ పాతికేళ్ల యువతి తల్లిదండ్రులు పరమేశ్వరుడి పత్రికా ప్రకటనకి ప్రతిస్పందించారు. అమ్మాయి పేరు కూడా పార్వతే! ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులవలె వాగర్థ ప్రతిపత్తి కలిగి వుంటామని ఆశించాడు పరమేశ్వరుడు.

నాల్రోజులు సెలవు పెట్టుకుని నెల్లూరు ప్రయాణ మయ్యాడు పరమేశ్వరుడు. బట్టతల కనబడకుండా విగ్గు తగిలించాడు. ముడుతలుపడ్డ బుగ్గలు కనబడకుండా ఏవో క్రీములు ఎప్లై చేశాడు. అన్ని విధాల అందమైన యువకుడిలాగే తయారయ్యాడు.

వధువు తండ్రి పరమేశ్వరుణ్ణి సాదరంగా ఆహ్వానించాడు. లోపల్నుంచి అమ్మాయిని తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు భార్యామణిని.

అమ్మాయిని తీసుకొచ్చి ఎదురుగా కూర్చోబెట్టేక, ఏవో నాలుగు ప్రశ్నలు లాంఛనంగా వేసి- పిల్ల నచ్చినట్టు చెప్పేసి, ముహూర్తం కూడా పెట్టించమని చెప్పేసి సెలవు పుచ్చుకున్నాడు పరమేశ్వరుడు.

అమ్మాయి తండ్రి పొంగిపోయాడు!

కాని- అమ్మాయి తల్లి కృంగిపోయింది!

"ఏవండీ!" పిలిచింది భర్తని.

వెళ్లాడు.

"ఈ పెళ్లి కొడుకు పాతికేళ్ల కిందట నన్ను చూడ్డాని కొచ్చిన పెళ్లికొడుకండీ! ఎలా చూసినా ఇతని వయస్సు ఫైవ్ జీరోకి తక్కువుండదు" అంది.

మొదట పొంగిపోయిన వధువు తండ్రి ఇప్పుడు కృంగిపోయాడు!

పరమేశ్వరుడు, పార్వతి తండ్రి నుండి శుభ వర్తమానం ఎప్పుడు అందుతుందా అని తపస్సు చేస్తూనే వున్నాడు! కైలాసగిరిమీద కాదు. ఎమ్మార్వో ఆఫీసులో !

మనిషి ఆశాజీవికదా మరి? ●